# వేదాంతం

రచన :
కె. లింగరాజు

చూ చేరూ! ఈ జీవితంఅంతా పెద్ద మాయ. ఈ ప్రపంచం, ఈ కనపడే స్వరూపాలు అన్నీకూడా మిథ్య!

'.........'

'మానవజీవితం అంటే, ఈమాయా ప్రపంచకంలో ఆ మాయనాటక సూత్రధారి, మన పూర్వజన్మ కర్మఫలః తామన్ని ఆడిస్తూవుంటాడు.

'.........'

'ఈ భార్య, ఈ పిల్లలు, ఈ వేడుకలు, ఇవన్నీ మన జీవితధర్మాన్ని, ఆ పరమదేవుని పాదపద్మాలనుంచి, వేరు చెయ్యడానికి సాధనాలు. అవి మనకి వేరు పురుగులు...క్రిములు...చదలు...

'.........'

'మనం ఈ జీవితంలో, ఈ మానవరూపంలో చెయ్యతగ్గది, ఈ ప్రతిబంధాల్నుంచి, వేరుగాపడి...ఉండి, ఆ జగన్నాటక సూత్రధారుని తెలుసుకునేందుకు... ప్రయత్నించాలి...'

'.........'

'ఈ పాపపంకిలం, మలమూత్రఆయుతంతో, హేయమైన ఈశరీరంమీద మమత విడవాలి. ఈ భార్యాబిడ్డలు, ఈ బంధువులు వీరినంతా దూరంగాచెయ్యాలి...

'.........'

'నాకు మట్టుకు నేను, ఈ జీవితం లోంచి, ఈ ప్రపంచకంలోంచి బయటపడాలని ఏరోజుకారోజు పరాత్ముని ప్రార్థిస్తూనే వున్నాను.

'.........'

'ఈ దుఃఖాలు, ఈ సుఖాలు, అన్నీ కూడా తప్పింది. ఈ జీవితాన్ని ఆతనిలో ఐక్యంచేసుకోమని ఆక్రోదనంచేస్తున్నా.

'.........'

ఆయన, ఆ భక్తపరాయణుడు ఎప్పుడు కనికరిస్తాడో, ఎప్పుడు ఈ శరీరం లోంచి తప్పించి తీసుకెళ్ళుతాడో అని.

'.........'

'ఈ క్షణానికి ఈక్షణంలో, ఆయన చల్లని చెయ్యికోసం తయారుగావున్నా.

'.........'

'ఓ భగవంతుడా ఈక్షణంలో ఎందుకు ఈప్రాణం తీసుకెళ్ళవా? అని నిజంగా ఏడుస్తున్నా హృదయం సంక్షోభాల్తో.'

'ఆగండి!'

'ఎవరది?'

'నేను చెపుతా లెండి! మీరేనా... శ్రీ నృసింహ సోమయాజులుగారు'

'ఆ...అవును'

'రాజమండ్రినుంచి ఈ వూరువచ్చి నెల్లాళ్ళనుంచి వేదాంతోపన్యాలుఇస్తుంట.'

'ఆ ఎందుకండీ'

'ఎందుకా, ఎరగవూ, రాజమండ్రిలో ప్రసిద్ధ షాహుకారింట్లో బసచేసి, రాత్రిరాత్రి ఆయన్ని ఖూనీచేసి, ఇక్కడకి పెద్దవేదాంతి వేషంలో...ఘూటాకోర్'

'ఆ అయ్యోరామా! నేను కాదండి. నాకేం తెలియదండి...!

'తెలియదూ!' నువ్వు వాళ్ళింట్లో బసచేసావా? లేదా?

'చేసేనండి అది నిజమే. కాని...'

'కాని ... కానీలేదు, దమ్మిడీలేదు. పద పోలీసుస్టేషనుకు'

'అయ్యో ఏం కర్మం'

కర్మం ఏమిటీ! ఆయన్నిచంపి దొంగ వేషాలు, పదండి, ఉరిశిక్ష తప్పదు'

'ఆ ఉరిశిక్షే'

'ఓ నిస్సందేహంగా. మీకోసంఎంత పడిగాపులు పడవలసివచ్చింది. ఈదెబ్బతో మీకు కావలసిన ముక్తి.

'ఆ అప్పుడే. నూరేళ్ళు నింపేవురా దేముడా!'

'నీకు చావాలనే వుందిగా'

'ఓసారి మాయింటికి వెళ్ళి...'

'ఇంటికా ఎందుకు? ఈ పెళ్ళాం—బిడ్డలు అన్నీ వేరుపురుగులుగా'

'అది కాదండి ఇనస్పెక్టరుగారు. నిన్ననే మా మూడో అమ్మాయి మొగుడు వచ్చేడండి.

'వస్తే'

'కొత్తవాడండి. అయినా మా... ఇంటిది'

'ఇంకా ఇంటిదంటావు'

'ఒక్కసారి. అది కాపురానికివచ్చి రెండునెలలు అయ్యిందండి.

'అయితే నాకేం. ఏమో నిన్ను యీ రాత్రి బండిమీద తీసుకెళ్తాం. ఏవీ చేతులు.

'అయ్యో దేముడా ఎంత[illegible]ట్మడవయ్యా...

'ఆ వాణ్ణి తిడతావెందుకు!

లేదండి. అప్పుడే చావు తెచ్చిపెట్టి నందుకు.

'ఇందాక చావు కావాలన్నావుకా! మరి...!

'చెప్పడంలో ఎంతేనా చెప్పొచ్చండి. కాని ఆ పెళ్ళాన్ని, పిల్లల్ని...!

మరెందుకు అల్లాచెప్పేవూ? దొంగ'

'ఏదో పొరపాటు'

'ఉ, మరెప్పుడూ చెప్పకేం, తప్పుడు వేదాంతాలన్నీ.

'అల్లాగే కాని...ఈ ప్రపంచకంలో నిజంగా భగవంతుడు లేడండి'

'ఉన్నాడయ్యా, ఇంకెప్పుడూ యీ లాంటి మొట్టవేదాంతాలకి తావియ్యకేం. జాగ్రత్త.'

'ఆ, నీగొంతుక ఎక్కడో విన్నట్టు వుందండి.

'ఉందేం?'

'ఆ, ఎవరు? ఎవరు! మన నరిసిగాడే! ఆ!! ఎంతపని?

'అవునండి, ఎందుకు ఈవేదాంతాలు'

'అవునురా, నిజమే, మరి'

'అదంతా మిమ్మల్ని యిందులో పడెయ్యడాన్కే'

'ఉద్దండుడా హడలకొట్టేసేవు!'


క్రొత్తరకాలు! క్రొత్తపోకడ!




స్వచ్ఛమైన బంగారు - కావలసినప్పుడు
సొమ్ము చేసుకొనవచ్చును.

ఈ నగలు బంగారు గిల్టువేసినవికావు. లోపల లోహపు కడ్డీమీద బంగారు రేకు తొడగబడియుంది. కొద్దిఖరీదుకే ఎక్కువ నగలొస్తాయి.

మా ఖాతాదారులందరు మా టి. సి. యన్. గోల్డన్ మెటల్ నగలు కొన్నిసంవత్సరాలయిన తరువాత కాంతి తగ్గుచున్నవి. అట్లులేకుండా చేయవలసినదని వ్రాసిన లేఖలకు మేము యీ జీవితకాల గ్యారంటీ రకాలను ప్రచారంలోకి పెట్టుతున్నాము.

ఉంగరము ఒకటికి రు. 10-0-0, వి. పి చార్జీ 0-10-0.

పెద్దసైజు గాజులు 2 అం. పైబడినవి జత 1-కి రూ. 20-0-0
మధ్యమసైజు గాజులు $1\frac{3}{4}$ అం. నుండి 2 అం. లోపల జత 1-కి రూ. 15-0-0
బేబీ సైజు గాజులు $1\frac{3}{4}$ అం. లోపల జత 1-కి రూ. 10-0-0
వి. పి. చార్జీలు 0-10-0.




టి. సి. నాగలింగప్ప అండ్ కో.,

280, వాల్‌టాక్సురోడ్, పి. టి., మద్రాసు.

ఏజంటు :—శ్రీ కె. యన్. తిమ్మప్ప శెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.